# 768

ఎల్లకాలములో – ఎల్లవేళలలో
దేవా నిన్ను నే – స్తుతింతు
తండ్రియు నీవే – తల్లియు నీవే, బంధువు నీవే
నిన్ను నే స్మరియింతు
ఆదియు నీవే – అంతము నీవే జ్యోతియు నీవే
నిన్ను నే కీర్తింతు
కష్టములోను నష్టములోను దుఃఖములోను
నిన్ను నే సేవింతు

# 769 దైవ నరావతార సప్త ఫలములు

1యోహాను 3,4,5 అధ్యాయాలు

ఛాయం :ఏమి జన్మంబు ఏమి జీవనము

పల్లవి: దేవుడే – అవతారుడాయెను – సంపూర్ణ మానవ శిశువుగానే జన్మమాయెను= దైవ వక్తలు ఏళ్ళ తరబడి దైవ రాకను భువికి తెలుపగా – దేవ దూతల గాన మూలాకాశ మంగళా హారతులతో॥దేవుడే॥

1. భువిని కన్య మరియాంభ గర్భమున – బెత్లెహేమనెడు దావీదు పట్టణమందున – పన్నుగా నరపుత్రుడై – యా పశువులశాలలో జన్మమొందెను – పొత్తిగుడ్డల చుట్టబడియు – పశుల తొట్టెలో పరుండ బడెను ॥దేవుడే॥
2. పాపహరుడై జన్మమెత్తెను – పాపులను బ్రోవ ప్రాణ బలినే చేయవచ్చెను – ప్రాణ బలిచే తండ్రి ప్రేమను పుడిమిలో ప్రత్యక్ష పర్చెను – పాప ప్రాయశ్చిత్తమై తన శాంత ఫలమునే మన కీయవచ్చెను ॥దేవుడే॥
3. సాతాను క్రియలు – మోస కృత్యములు – హతమార్చుటకు యా దివ్య సుతుడుగా నవతరించెను – భూతములు పిశాచి పీడితులందరిని రక్షింప వచ్చెను – వాస్తవంబుగా లోకమందు పిశాచినే లయ పర్చవచ్చెను ॥దేవుడే॥
4. జీవమియ్యను జన్మమెత్తెను – సంపూర్ణ జీవము మానవులకు తాను తెచ్చెను – దైవ జీవమే తానటంచు దృఢముగా సెలవిచ్చియుండెను – దేవ జీవమే మనకు నియ్య బాల శిశువై జన్మమెత్తెను ॥దేవుడే॥



5. రక్షకుడుగా నవతరించెను – మన పక్షమున తా శిక్షలన్ని భరింపవచ్చెను – రోగములలో వ్యాధులందు – శోధనలు మరి కీడులందు లెట్టి కాలము నందైన దండి రక్షకుడై యుండ ॥దేవుడే॥
6. సత్యదేవుని ఎరుగునట్లును – మానవులంతా నిత్య తండ్రిని తెలుసుకొనుటకును – తానే దేవుని రూపమై – తన దివ్య జ్ఞాన వివేకములను బోధలందు మనకు నిచ్చి – తండ్రి ప్రేమను మనకు చూపను ॥దేవుడే॥
7. దేవుని వాక్యమే శరీరమాయెను – దైవ పరిపూర్ణ తింతే క్రీస్తు నందే నివాసమాయెను – దైవ పూర్ణుడైన క్రీస్తుని కృపయు సత్య సంపదలతో ఆత్మ రూపమందే నిత్య నివాసుడై యుండ వచ్చెను ॥దేవుడే॥

– గోవాద దేవమణి

# 770 క్రైస్తవ జీవిత సూత్రములు

పల్లవి: సామాన్యమటండే – సత్క్రైస్తవులై
జీవించుట – పరిపూర్ణులై జీవించుట॥సామాన్య॥

1. మారు మనస్సు కలిగియుండ వలెను – మూఢగుణములు మానవలెను మోస కృత్యములు విడువవలెను – మహిని క్రీస్తునే సేవించవలెను॥సామాన్య॥
2. గాలి ధూళి సైతాను పూజలు – పలు వతా మాయ పూజలు సలలితీముగా శారీర క్రియలు మానవలె లోక భోగము లెల్ల ॥సామాన్య॥
3. తండ్రి దేవుడని విశ్వసించాలి – కుమారుడేసుని కృపను నమ్మాలి – పావనాత్ముని మదిని నమ్మాలి – పరిశుద్ధ త్రిత్వమునే నమ్మియుండాలి ॥సామాన్య॥
4. దశాజ్ఞాలను సరించాలి – దైవ వాక్కులను మదినంచాలి – దేవ యేసుని పోలి నడవాలి – దైవ గ్రంథమునే పఠించుచుండాలి ॥సామాన్య॥
5. శిలువ గుర్తు నొందు విశ్వాసులంతా – సిలువ క్రీస్తుని విశ్వాస మందు – సిగ్గు నొందక భువిలో నొప్పుకొనుచు – చావుదనుక సాక్షమిచ్చుచుండాలి ॥సామాన్య॥
6. దేవుని బిడ్డలమై – బ్రతుకు చుండాలి – దైవ రాజ్యము నొంది యుండాలి – దేవ యేసుని దేహమవ్వాలి – దేవుని నిత్యము ప్రార్థించుచుండాలి ॥సామాన్య॥

– గోవాద దేవమణి